సంక్షేమ శాఖ మంత్రి పేషీలో జీతాల కరువు

ప్రజాశక్తి-అమలాపురం

సాక్షాత్తు సంక్షేమ శాఖ మంత్రి పేషీలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని కరువు పరిస్థితుల్లో జగన్ ప్రభుత్వం ఉందని, తన కార్యవర్గ సంక్షేమమే చూసుకోలేనివాడు ప్రజలు సంక్షేమం ఏం చూసుకుంటాడని టిడిపి అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జియం హరీష్ బాలయోగి అన్నారు. తన సొంత పేషీలోని సిబ్బందిని చక్కదిద్దలేని మంత్రి రాష్ట్ర ప్రజల బాగోగులు ఏమి చూస్తారని ప్రశ్నించారు. దేశంలోనే ఎక్కడా జరగని రీతిలో తన సొంత పేషీ కి తాళం వేయించుకున్న ఈ సంక్షేమ శాఖ మంత్రి కూడా చంద్రబాబును, లోకేష్‌ను దూషించడం హాస్యాస్పదం అన్నారు. అప్పులు తెచ్చి బటన్ నొక్కి చేసే ప్రజా సంక్షేమం కూడా అరకొరగానే ఉందని ఎద్దేవా చేశారు. అప్పుల భారం ప్రజల మీద మోపి, పన్నుల పేరుతో ప్రజలను పీల్చుకుతింటున్నారని, ఈ నెలలో వచ్చిన కరెంట్ బిల్లులు ఈ విధంగానే ప్రజలను షాక్ కొట్టాయని ఎద్దేవా చేశారు.

భగ భగ మండిన భానుడు

జాడ లేని నైరుతి రుతుపవనాలు
కర్ఫ్యూను తలపించిన రోడ్లు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కొబ్బరి తోటలు, గోదావరి పరవళ్లతో నిత్యం చల్లదనాన్ని తలపించే కోనసీమ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. మే నెల కంటే జూన్ నెలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఈ నెలలో 42 నుండి 46 డిగ్రీలు వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం పది గంటల నుండి భానుడు భగ భగ మంటూ ప్రతాపం చూపుతున్నాడు. వేసవి వేడితో పాటు వడగాల్పులు మొదయాయ్యాయి. ఇక జూన్ నెల ఒకటో తేదీన రావాల్సిన రుతు పవనాలు నెలలో సగం రోజులు గడిచినా జాడ లేదు. వేడి తట్టుకొలేని జనం 12 గంటల నుండి ఇళ్లకే పరిమిత మవుతున్నారు. దీంతో మెయిన్ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారి కర్ఫ్యూ వాతావరణం తలపిస్తున్నాయి. ఇక విద్యుత్ లో ఓల్టేజితో ఫ్యాన్లు సరిగ్గా తిరగక జనం

నిర్మానుష్యంగా రామచంద్రపురం మెయిన్ రోడ్డు

వేసవి అంటే ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. తొలకరి వర్షాలు ఎప్పటికి వస్తాయి, వాతావరణం ఎప్పటికి చల్లబడుతుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

స్కానింగ్ సెంటర్లపై మరింత నిఘా

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్‌లపై తరచుగా డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన పిసి పిఎన్డిటి చట్టం మీద డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ డిస్టిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో 4 నూతన స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లకు, 7 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లు పునరుద్ధరణ కొరకు డిఎంహెచ్ఒ దుర్గారావు దొర ప్రతిపాదించారు. వీటిలో నాలుగు నూతన స్కానింగ్ సెంటర్లకు 6 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూజజ జిల్లాలోని స్కానింగ్ సెంటర్ లపై వైద్యాధికారులు తరచుగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఆదేశించారు. నూతనంగా అనుమతులు మంజూరు చేసిన స్కానింగ్ సెంటర్లలో ఒకటైన యుపిహెచ్‌సి (పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) రామచంద్రపురంలో పేషంట్ల ప్రైవసీకి భంగం కలగకుండా స్కానింగ్ మెషిన్స్ ను దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కానింగ్ సెంటర్లకు అనుమతులు ఇచ్చేముందు చేసే తనిఖీల్లో రెవెన్యూ, మెడికల్ అధికారులతో పాటు పోలీస్ అధికారులను కూడా భాగస్వామ్యులను చేయాలన్నారు. అమలాపురం ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్ మెషిన్ ఏర్పాటు చేసే దిశగా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రతిపాదనలు పంపాలని డిసిహెచ్ఎస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, ఎఎస్‌పి ఖాదర్ బాషా, అడిషనల్ డి ఎం హెచ్ఒ భరత లక్ష్మి, డిసిహెచ్ఎస్ పద్మశ్రీరాణి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ డాక్టర్ పిఎస్ఆర్ శర్మ, వైద్య ఆరోగ్య అధికారులు, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో భవిత సంరక్షణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ పర్యావరణ విభాగం నిర్వహిస్తున్న అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం దశ దినోత్సవాల్లో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం తారా డిగ్రీ కళాశాలలో 'పర్యావరణ పరిరక్షణ' 'నీటి సంరక్షణ' అనే అంశాలపై మంగళవారం సెమినార్లు నిర్వహించారు. 'పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.వి.వి. సత్యనారాయణ మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశం ప్రకారం ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, ఎక్కడ ప్లాస్టిక్ కనిపించినా యువత, విద్యార్థులు సేకరించి రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాలని, ప్లాస్టిక్‌ను వాతావరణం నుండి వేరుచేసి పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని తద్వారా వ్యవసాయ రంగాన్ని సరక్షించాలని ఆయన పిలుపు ఇచ్చారు. జన విజ్ఞాన వేదిక పర్యావరణవేత్త కె.మత్యుంజయ రావు నీటి సంరక్షణ అంశంపై మాట్లాడుతూ ప్రపంచంలో 2 శాతం మంచి నీరు మంచుగడ్డ రూపంలో వుండగా 1 శాతం నీరు మాత్రమే

సదస్సులో పాల్గొన్న జెవివి నాయకులు

మానవ వినియోగానికి పనికి వస్తుందన్నారు. ఒక శాతం నీటిని ప్రపంచ జనాబా 800 కోట్లు మంది వినియోగించుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడటమే గాక పెరుగుతున్న జనాభాకు నీరు అందించేందుకు ప్రభుత్వాలు సముద్ర జలాల నిర్లవణీకరణ చేపట్టాలన్నారు. అడవులను సంరక్షించి నీటివనరులను అభివద్ధి పరచాలని అవగాహన కల్పించారు. చెకుముకి జిల్లా కన్వీనర్ ఎన్.అబ్బులు 'ఆపుదమా కాలుష్యాన్ని' అనే పాట పాడారు. కల్పించేను. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ అధ్యక్షత వహించగా భౌతిక శాస్త్ర అధ్యాపకుడు వెంకట రమణ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి-అయినవిల్లి

సిఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు మంగళవారం పంపిణీ చేశారు. కె.నాగలక్ష్మికి రూ.45000, గుబ్బల నాగమోహన్ సాయికి రూ.10,000, ఎన్.దుర్గాప్రసాద్‌కు రూ.20,000 గుదే దుర్గకు రూ.12,000ల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, ఎంపిడిఒ తాడి శ్రీ వెంకటాచార్యులు, సర్పంచులు బొక్కా కామేశ్వరరావు, కుసుమ లిల్లీ మంగేష్కర్, సత్యనారాయణ, ఎంపిటిసిలు గుత్తుల శ్రీరామ్ మూర్తి, పి.సుబ్బారావు, యడ్ల కిరణ్ బాబు, జి.నాగబాబు, బొంతు శ్రీనివాస్, బొంతు రాజేంద్ర ప్రసాద్, కమిడి వెంకటేశ్వరరావు, డి.బుజ్జి, ఎం.రాజా, ఎం.స్వామి, గంజి బుజ్జి పాల్గొన్నారు.

సిపిఎం నేతల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

ప్రజాశక్తి-అమలాపురం

పశ్చిమ గోదావరి జిల్లా చించినాడలో శాంతియుతంగా చేపట్టిన ప్రదర్శనను పోలీసులు అడ్డుకుని అరెస్టులు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. పెరుగులంక భూముల్లో అక్రమ తవ్వకాలను నిరసిస్తూ దళితులకు సంఘీభావంగా అఖిలపక్ష సభ అనంతరం ప్రశాంతంగా నిర్వహిస్తున్న ప్రదర్శను పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూముల్లో అక్రమ తవ్వకాలను వెంటనే ఆపాలన్నారు. చించినాడ గ్రామంలో దళితులు 40 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూముల్లో ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అండతో చేస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలన్నారు. ప్రశాంతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అడ్డుకుని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం, స్థానిక ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మండల కార్యదర్శి కె.బాలరాజుతో సహా 40 మందిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు.

17న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

ప్రజాశక్తి-అమలాపురం

వికాస ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన అమలాపురం కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 5 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని తెలిపారు. 263 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ పాల్గొన్నారు.

గచ్చకాయలపొరలో భూపరిశీలన

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన పంచాయతి శివారు గచ్చకాయలపొర సమీపంలో పర్యాటక కేంద్రం ఏర్పాటు చేసేందుకు అవసరమైన 17 ఎకరాల ప్రభుత్వ భూమిని జాయింట్ కలెక్టర్ ధ్యాన్‌చంద్ మంగళవారం పరిశీలించారు. 2017లో పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయడం కోసం ధరకాస్తు చేసుకొన్న సంగతి విదితమే. గతంలో జిల్లా అధికారులు ప్రభుత్వ భూమి గురించి రెవెన్యూ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటి జి.ఝాన్సీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.సత్యవేణి, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వేసవిలో మంచినీటి సరఫరా సక్రమంగా ఉండాలని దీనికోసం అధికారులు అప్రమత్తంగా ఉండాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కష్ణ అన్నారు. ఆయన మంగళవారం వెల్ల వాటర్ స్కీమ్‌ను పరిశీలించారు. పట్టణంలోని తాగునీటి సరఫరా ప్లాంట్, స్టోరేజ్ ట్యాంక్‌లను పరిశీలించారు. వాటి పని తీరును, ప్లాంట్ పరిసరాల్లో నాటిన మొక్కలు, వృక్షాలను పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్ తేజేశ్వరరావు, మున్సిపల్ డిఇ దుర్గా ప్రసాద్, వెల్ల గ్రామ సర్పంచ్ సూరిబాబు,

స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న మంత్రి వేణు

ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని సచివాలయంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ఉషారాణి, రాజ్‌కుమార్ పనితీరుపై కలెక్టర్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు కాట్రేనికొన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. సచివాలయ పరిధిలో వైద్య సిబ్బంది ఇద్దరూ సుమారు 5 నెలల నుండి సక్రమంగా హాజరు కావడం లేదని సర్పంచ్ సుధాకర్ ఆరోపించారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కె.కామేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు నీలిమలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పొగాకు వ్యతిరేక దినోత్సవాలపై అవగాహన

అమలాపురం : అయినవిల్లి మండలంలోని వీరవల్లిపాలెంలో మంగళవారం పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కల్పించారు. నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రామ్ సోషల్ వర్కర్ ప్రమీల మాట్లాడారు. పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. ఎవ్వరు పొగాకుఉ సంబంధించిన బిడి, సిగరెట్, గుట్కా పాన్ వంటివి వాడరాదన్నారు. ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ గరిమెళ్ల రవి, విఆర్ఒ తోట సీతాదేవి, బి.నాగలక్ష్మి, శ్రీహరి, రేష్మ, వినీల, రాజ్యలక్ష్మి, మణికంఠ పాల్గొన్నారు.

చిరుద్యోగికి యువత ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అయినవిల్లి

కొద్దిరోజుల క్రితం కె.జగన్నాధపురం సచివాలయంలో అసిస్టెంట్ లైన్‌మ్యాన్ రాయి ధనరాజ్ విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ స్తంభం పైనుంచి పడి, తీవ్రగాయాల పాలయ్యాడు. ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న బాధితుని మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు గంగుమళ్ల అన్నపూర్ణ మంగళవారం పరామర్శించారు. స్థానిక విజయ బేతాళ యువజన సంఘం, శ్రీకష్ణదేవరాయ కాపు సంఘ సభ్యులు నల్లా చిన్న నేతత్వంలో సేకరించిన రూ.15 వేల సాయాన్ని,పండ్లు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందచేశారు. ఆపదలో వున్న వ్యక్తికి స్థానిక యువత ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం ఆదర్శప్రాయమని, ఆపదలో అండగా నిలవడమే నిజమైన సాహసమన్నారు. స్ఫూర్తిదాయకం మార్గదర్శకంగా నిలిచిన యువతను కొనియాడారు. క్షతగాత్రుడు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సంఘ సేవకులు జిఎంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంగుమళ్ళ శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, రాయి జనార్ధన రావు, యర్రంశెట్టి శ్రీను, బొబ్బిలి బాలాజీ, నల్లా గణేష్, వల్లభరెడ్డి ఫణి కుమార్, గాలిదేవర సతీష్, కొప్పిశెట్టి వీరబాబు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఇజ్రాయిల్‌ను కలిసిన ఉద్యోగులు

అమలాపురం : ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్‌ను ఎపిఎస్ఆర్‌టిసి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.అబ్రహాం మంగళవారం కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఇజ్రాయిల్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి 52 వేల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.కాంతారావు, వైస్ ప్రెసిడెంట్ పిడిఎస్ బాబు, రాష్ట్ర నాయకులు జి.నాగభూషణం, జి.ప్రకాష్, మందపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

108లో శిశువు జననం

ఆలమూరు : మండలంలోని జొన్నాడ ముగ్గువారి పేటకు చెందిన గర్భిణి మనిపూరి లచ్చమ్మ పురిటి నొప్పులతో బాధ పడుతుండగా బంధువులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. ఆలమూరు నుంచి 108 అంబులెన్సులో సిహెచ్‌సికి తీసుకుని వెళుతుండగా మార్గం మధ్యలో ఆడ బిడ్డకి జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డకి, తల్లికి మెడికల్ టెక్నీషియన్ ఈతకోట భారతి, పైలట్ పల్లికొండ రాజేష్ వైద్య సేవలందించారు.

అమృత్ సరోవర్ చెరువుల పరిశీలన

ఉప్పలగుప్తం : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అమృత్ సరోవర్ చెరువుల అభివృద్ధి పనులను మంగళవారం అధికారులు పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. గొల్లవిల్లి యల్లారమ్మ చెరువు, ఎస్.యానం చెరువులు అమత్ సరోవర్ పథకంలో అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనులను అమత్ సరోవర్ చెరువుల అభివద్ధి పరిశీలన టీం లీడర్, మండపేట ఆర్ డబ్ల్యు ఎస్ డిఇ,ఎజి రామారావు, ఉపాధి ఎపిడి, బి.చంద్రమోహన్, ఎపిఒ, వి.రాజామణి పరిశీలించారు. చెరువుల ఆధునికీకరణలో చేపట్టాల్సిన నిబంధనలను టిఎలు ఎం.దేవిపార్వతి, నాని, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌లు ముళ్ల ధనలక్ష్మి, చీకట్ల సుబ్బారావుకు అధికారులు సూచించారు. వైసిపి నాయకులు జోగి రాజా, జొన్నాడ చిన్ని తదితరులు ఉన్నారు.

సామాన్యులకు ఛాంబర్ అండగా నిలవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

నూతనంగా ఎన్నికైన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సామాన్యులకు అండగా నిలవాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కష్ణ అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార సభలో మంగళవారం మంత్రి పాల్గొని ప్రసంగించారు. 23 వ్యాపార సంఘాలు కలిసి ఒకే వేదికపై సంఘటితం కావడం మంచి పరిణామం అన్నారు. 1986 నుండి చాంబర్ ఆఫ్ కామర్స్ కొనసాగుతోందని ఆయన వివరించారు. అనంతరం నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా కొవ్వూరి తాతారెడ్డి, ఉపాధ్యక్షులుగా కంచుమర్తి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శిరిగినీడి దుర్గాప్రసాద్, కోశాధికారిగా మాదాల లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరితో పాటుగా సభ్యులను ఎన్నుకున్నారు. వీరందరి చేత మంత్రి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చంటి రెడ్డి, సీనియర్ రాజకీయ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, వైసీపీ నాయకులు వాడ్రేవు సాయి ప్రసాద్, దోమలపాటి సత్యనారాయణ, అధిక సంఖ్యలో వ్యాపారులు, వర్తకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.50 లక్షలు విలువైన భవనాన్ని ఛాంబర్‌కు తాతారెడ్డి హేండోవర్ చేశారు.

రాగి జావ పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో విద్యార్థులకు ఉదయమే అందిస్తున్న రాగి జావను జిల్లా ఉప విద్యాశాఖాధికారి పి.శాలెంరాజు రుచి చూసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు

రాగి జావను రుచి చూస్తున్న శాలెంరాజు

తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ పాల్గొన్నారు.

8వ వార్డులో 'జగనన్న కంటి వెలుగు'

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఎనిమిదవ వార్డులోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నేత్ర వైద్య శిబిరాలను వార్డు ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆప్తాలమిక్ సత్యనారాయణ పలువురికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు,కౌన్సిలర్లు పోతంశెట్టి వరప్రసాద్, గ్రంధి శ్రీనివాస్, రవికుమార్, మాజీ కౌన్సిలర్ కొల్లి వరలక్ష్మి, వైసిపి నాయకులు మందపల్లి సుధాకర్ మందపల్లి సంజీవ్ పాల్గొన్నారు.

వారాహి యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టబోయే వారాహి విజయ యాత్ర నేపథ్యంలో మంగళవారం అమలాపురం నియోజకవర్గం గడియార స్తంభం వద్ద పార్టీ నాయకులు డిఎంఆర్.శేఖర్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతి గ్రామంలోనూ పోస్టర్లు ఉండేలా కార్యాచరణ చేసినట్టు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ వారాహి యాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రతి నియోజకవర్గంలో పర్యటించేలా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూపొందించారని తెలిపారు. తొలి విడతగా 11 నియోజకవర్గాల్లో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. రేపు కత్తిపూడిలో జరగబోయే తొలి వారాహి బహిరంగ సభకు అమలాపురం నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చేలా జన సమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల సతీష్, ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, లింగోలు పండు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, అర్.డి.యస్.ప్రసాద్, కౌన్సిలర్లు పడాల శ్రీదేవి నానాజీ, తిక్కా రాణి ప్రసాద్, డి.దుర్గా భవాని, మోటూరి వేంకటేశ్వర కనకదుర్గ, బట్టు పండు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో పెరిగిన అవినీతి

అమలాపురం రూరల్ : జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి పెరిగిపోయిందని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలమూరి ధర్మపాల్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆదాయ మార్గాలు చూపకుండా కంపెనీలు ఏర్పాటు చేయకుండా ధరలు పెంచుకుంటూ పేదవాడి మీద భారం మోపుతున్నారని అన్నారు. పేదల కడుపు కొట్టే జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే రాష్ట్రంలో బతకలేని పరిస్థితులు సంభవిస్తాయని అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఏమన్నా వైసిపి వారు నోరు మెదపట్లేదని అన్నారు.

ధాన్యం అగ్నికి ఆహుతి

ఉప్పలగుప్తం : పట్టుబడి పట్టేందుకు సిద్ధం చేసిన ధాన్యం రాశి అగ్నికి ఆహుతి అయిన సంఘటన ఇది. ఉప్పలగుప్తం పంచాయితీ చీకట్లపాలెంకు చెందిన రైతులు సలాది సత్యనారాయణ, గణపతి, అనంతలక్ష్మి, జగదీశ్వరరావు, నారాయణరావుకు చెందిన ఖరీఫ్‌లో సాగు చేసిన 15 ఎకరాల్లోని 750 బస్తాల ధాన్యాన్ని రాశి పోశారు. మంగళవారం ధాన్యం రాశి పక్కనే నిప్పు రవ్వలు ధాన్యం రాశిపై పడి మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ లోపు అగ్నిమాపక దళం వచ్చి మంటలను పూర్తిగా ఆర్పి వేశారు.

తాగునీటి కాలుష్యంపై ఫిర్యాదు

రామచంద్రపురం : యర్రపోత వరంలో ఉప్పునీటి రొయ్యల చెరువులతో భూగర్భ జలాలు కాలుష్యం అయ్యాయని దీనివల్ల తాగునీటికి ఇక్కట్లు తప్పడం లేదని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకు పాడైన జలాలు సరఫరా కావడంతో కుళాయిల ద్వారా వచ్చే నీటిని తాగేందుకు గ్రామస్తులు ఇష్టపడటం లేదు. దీంతో మంచినీటికి ఇక్కట్లు తప్పడం లేదని గ్రామం చుట్టూ ఉప్పునీటి రొయ్యల చెరువులు సాగవ్వడంతో భూగర్భ జలాలు పడేయని దీనిపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, అధికారులు చర్యలు తీసుకోవాలని మంచినీటి చెరువుల చేపల పెంపకం అనుమతులు తీసుకుని అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

అంగన్‌వాడీల కృషి అభినందనీయం

అంబాజీపేట : నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దేందుకు అంగన్‌వాడీలు చేస్తున్న కృషి అభినందనీయమని సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. పి.గన్నవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మామిడికుదురు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జనభగీరది కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. చిన్ననాటి నుండి పిల్లలు చదువు పట్ల ఉత్సాహం చూపేలా తీర్చిదిద్దా లన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ విద్యాశ్రీ , సూపర్వైజర్ విజయలత, పంచాయతీ కార్యదర్శి పిఎస్ విఎస్.ప్రసాద్, అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, సూర్యకాంతం, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

చివరకు చరిత్ర హీనులుగా మిగిలిపోతామేమో సార్..!!

పలుచోట్ల జెవికె కిట్ల పంపిణీ

పలుచోట్ల మంగళవారం విద్యాకానుక కిట్ల పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

మండపేట విద్యావ్యవస్థలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక సత్యశ్రీ రోడ్డులోని ఎస్-ఎస్‌వివి చౌదరి మున్సిపల్ హైస్కూల్లో జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార్యక్రమం ఎంఇఒ నాయుడు రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కౌన్సిల్ సభ్యులు పోతంశెట్టి వరప్రసాద్, మొండి భవాని, చిట్టూరి సతీష్, గ్రంధి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మార్చేది విద్యేనని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేస్తోందన్నారు. అనంతరం పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి ఒ.రామకష్ణ, ఎంపిడిఒ ఐదం రాజు, మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్ కుమార్, వైసిపి నాయకులు ముమ్మిడివరపు బాపిరాజు, యరమాటి వెంకన్నబాబు, సాధనాల శివ భగవాన్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** సర్పంచ్ గుణ్ణం రాంబాబు గుమ్మిలేరు ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తాతపూడి సుశీలతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** వెల్ల గ్రామంలో ప్రధానోపాధ్యాయులు బి.వీరభద్రరాజు, హసన్ బాదలో ప్రధానోపాధ్యాయులు పిఎస్‌బి.సుందరి అధ్యక్షతన జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ నిర్వహించాఉ. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి మేర్నీడి వేంకటేశ్వరరావు, ఎంపిపి అంబటి భవానీ, వెల్ల గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, విద్యా కమిటీ చైర్మన్ దునే వెంకటేష్ పంపిణీ చేశారు. హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, విద్య కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువతి నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఆటో ప్రయాణికులపై బీహార్ వ్యక్తుల దాడి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట నుంచి పిఠాపురం వెళుతున్న ఒక ఆటోలో ప్రయాణికులపై ఇద్దరు బీహార్ వ్యక్తులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. సామర్లకోట స్టేషన్ సెంటర్లోని సాయిబాబా ఆలయం వద్దగల పిఠాపురం ఆటో స్టాండ్ పాయింట్లో ఒక ఆటో ఎనిమిది మంది ప్రయాణికులతో బయలుదేరింది. ప్రయాణికులు మాదిరిగానే ఇద్దరు బీహార్‌కు చెందిన వ్యక్తులు ఆటోలో డ్రైవర్‌కి ఇరువైపులా కూర్చొన్నారు. కోదండరామపురం సమీపాన గల జీడిపిక్కల ఫ్యాక్టరీ వద్ద వారు ఆటోను రోడ్డు పక్కన ఆపమని డ్రైవర్ రాంసింగ్‌పై ఒత్తిడి చేశారు. డ్రైవర్‌పై దాడి చేసి పొడిచారు. మహిళల మెడల్లో ఉన్న బంగారపు ఆభరణాలను లాక్కున్నారు. అదే సమయానికి కోదండరామపురం ప్రాంతానికి చెందిన యువతి వర్ధనపు రమ్యకు సోదరుడు ఫోన్ చేశాడు. బీహార్ వ్యక్తులు ఇది గమనించారు. పోలీసులకు రమ్య సమాచారం ఇస్తుందని అనుమానంతో ఆమెపై ఇనుపురాడ్‌లతో దాడి చేశారు. ఆటోలోని మరో ప్రయాణికురాలు పిఠాపురం పట్టణానికి చెందిన మంగ వీర వీరిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఆమెపైనా దాడి చేశారు. ఆటోడ్రైవర్‌ను పొదల్లోకి నెట్టేసి ప్రయాణికులతో పాటు ఆటోను తీసుకెళ్లిపోయారు. గాయాల పాలైన డ్రైవర్ రామ్ సింగ్ తోటి డ్రైవర్లకు ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు. దీంతో పిఠాపురం నుంచి సామర్లకోట దారిలో వారు గాలింపు చేపట్టారు. గమనించిన బీహార్ వ్యక్తులు పిఠాపురం మండలం కుమారపురం సమీపంలో ప్రయాణికులను ఆటోను విడిచిపెట్టి దోచుకున్న బంగారు ఆభరణాలతో పరారయ్యారు. వీరిలో ఒకరిని పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్లో పోలీసుల అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. గాయాల పాలైన వారి నుంచి పోలీసులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. బీహార్ గ్యాంగ్ కోసం గాలిస్తున్నారు.

100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో మంగళవారం మురారి అటవీ ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో సారా తయారికి సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే పెద్దాపురం మండలం కాండ్రకోటంలో సారా కేసులకు సంబంధించి తప్పించుకు తిరుగుతున్న ఒకరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. గండేపల్లిలో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో భాగంగా సారా అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఇబి సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టు విరిగి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని గిడజాంలో మంగళవారం వీచిన ఈదురు గాలులుకు గ్రామ శివారు వున్న భారీ వక్షం విరిగి పడడంతో పులుగు రాజులు (60) అక్కడిక క్కడి మతి చెందాడు. మతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనతో గిడాజం గ్రామంలో విషాద

ఛాయలు అలుముకున్నాయి.

సెల్ ఫోన్ల అప్పగింత

ప్రజాశక్తి - కాకినాడ క్రైం

వివిధ కారణాలతో పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్‌ఫోన్లను కొన్నింటిని మొబైల్ ట్రాక్ ద్వారా రికవరీ చేసి యజమానులకు అప్పగించామని ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వీటిని అందించారు. మొబైల్ ట్రాక్ సిస్టమ్‌ను గత ఫిబ్రవరిలో ప్రారంభించామన్నారు. ఇందులో మొదటి విడతగా 249 ప్రస్తుతం 231కి కలిపి మొత్తం 570 సెల్ ఫోన్లను రికవరీ చేసి వాటిని యజమానులకు అందించామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి పి.శ్రీనివాస్, కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.రామకోటేశ్వర్రావు, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి.ఈశ్వరుడు,

ఐటి కోర్ ఎస్ఐ డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే రిజర్వేషన్ కౌంటర్ వద్ద యాచకుని మృతదేహం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట రైల్వే స్టేషన్లోని రిజర్వేషన్ కౌంటర్ వద్ద గుర్తు తెలియని మృతదేహం మంగళవారం కలకలం రేపింది. మృతదేహం నుంచి దుర్వాసన వస్తుండడంతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది ఇబ్బంది పడ్డారు. రైల్వే అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. మృతుడు స్థానికంగా వుండే యాచకునిగా ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి. పోలీసులు నిర్ధారించారు. మృత దేహాన్ని మార్చురికి తరలించారు. మృతుని వివరాలు పూర్తి గా తెలియాల్సి

యానాం వార్తలు

దంత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

127 మందికి దంత వైద్య పరీక్షలు

ప్రముఖ వ్యాపారవేత్త కాటంశెట్టి వెంకటరామ్మూర్తి, యానాం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్ ఆధ్వర్యంలో స్థానిక కనకాలపేట శ్రీ కామిశెట్టి శ్రీపరశురామ వరప్రసాదరావు నాయుడు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ మునిస్వామి పాల్గొని ప్రారంభించారు. కోనసీమ కిమ్స్ ఆసుపత్రి వైద్యులు 127 మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. టూత్ పేస్టులు పంపిణీ చేశారు. జూన్ 19న రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహించామని దినేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి, కోన సూరిబాబు, పుగాకు వాసు, జి.రాజేష్, అర్జున్, కోన జయరాజ్ పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఆర్ఎఒ

16న యానాంలో ఛీఫ్ సెక్రటరీ పర్యటన

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 16న యానాంలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యటించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ శాఖల అధికారులతో ఆర్ఎఒ మునిస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణప్రవీణ్, ప్రభుత్వ ఆసుపత్రి డిడి టి.రవిశంకర్, అగ్రికల్చర్ డిడి గణేషన్, ఎలక్ట్రిసిటీ ఎఇ లంక కృష్ణారావు, పిడబ్ల్యుడి ఎఇ కాళ్ల నాగరాజు, సిఐ షణ్ముగం ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి అధికారులతో ఎంఎల్ఎ సమావేశం

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ ఒఎన్‌జిసి అధికారులు మాలిక్, రత్నేష్‌కుమార్‌లతో మంగళవారం సమావేశమయ్యారు. ఒఎన్‌జిసి సంస్థ ద్వారా యానాం నియోజకవర్గానికి రావాల్సిన నిధులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ ముందుగా ఒఎన్‌జిసి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించినందుకు వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మత్స్యకారులకు వేట నిషేధం మంజూరు చేయాలని కోరారు. అర్హులైన దరియాలతిప్ప సొసైటీ రైతులకు పైప్‌లైన నష్టపరిహారం జమ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు.

కృష్ణయ్యనాయుడుకు నివాళి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో యానాం పట్టణ మేయర్‌గా వ్యవహరించిన సమతం కృష్ణయ్యనాయుడుకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఆయన వర్ధంతినిమంగళవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, కొల్లు ప్రసాద్, చెల్లి గోపీనాథ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోకృష్ణయ్య నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ, కృష్ణయ్యనాయుడు కుటుంబ సభ్యులు

పవన్ యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 14 నుంచి చేపట్టిన వారాహి యాత్రను జయప్రదంచేయాలని జనసేన పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పితాని బాలకృష్ణ పిలుపునిచ్చారు. 19వ తేదీ రాత్రికి వారాహి యాత్ర ముమ్మిడివరం చేరుకుంటుందని, 20న ముమ్మిడివరం విష్ణాలయం జంక్షన్లో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనతరం వారాహి యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ ముత్యాల జయలక్ష్మి, జెఎస్‌పి మండల అధ్యక్షుడు అత్తిలి బాబూరావు, నాయకులు, జి.వేమవరం సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, టేకుమూడి త్రిమూర్తులు ప్రసాద్, రాయుడు గోవిందు, నాని పాల్గొన్నారు.

వృద్ధులకు నూతన దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అడబాల శ్రీనివాసరావు, స్వర్ణ దంపతుల కుమారుడు సాయితేజ పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు మాట్లాడారు. పుట్టిన రోజున ఏదొక సేవా కార్యక్రమం చేస్తే దానికి సార్థకత చేకూరుతుందన్నారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు మాట్లాడుతూ పుట్టినరోజును ఆడంబరంగా కాకుండా నిరాడంబరంగా వృద్ధుల సమక్షంలో జరుపుకుని వారికి నూతన వస్త్రాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, ఎస్.శ్రీనగేష్, రాజా, పరస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు అందిస్తున్న శ్రీనివాసరావు దంపతులు

రాజబాబు ఆదర్శనీయుడు

వర్ధంతి సభలో వక్తలు ఉత్సాహంగా నాటిక పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఒక సినీ నటుడు గానే కాకుండా, కళా రంగంలో ఎంతో మందికి భవిష్యత్తును అందించిన బొడ్డు రాజబాబు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తారని సినీ నటుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ దంటు కలెక్షేత్రంలో

చీకటిపువ్వు నాటికలో ఓ సన్నివేశం

నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటిక పోటీల్లో భాగంగా బొడ్డు రాజబాబు వర్ధంతిని నిర్వహించారు. ఆయన కుమారులు రమేష్, వీరన్న చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత రాజబాబు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వందమందికి పైగా పేదలకు ఉచితంగా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ తనకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన డైరెక్టర్ మారుతి, నన్ను భవిష్యత్తులో తీర్చిదిద్దిన రాజబాబు ఎప్పటికీ మరువలేనన్నారు. కళారంగాన్ని నమ్ముకుని వచ్చిన ఎంతోమందికి భవిష్యత్తునిచ్చిన ఏకైక నటుడు బొడ్డు రాజబాబు మాత్రమేనని చలికాని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పలువురి సీనియర్ కళాకారులను ఘనంగా సన్మానించారు.

ఆకట్టుకున్న 'చీకటి పువ్వు'

చైతన్య కళాభారతి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చీకటి పువ్వు నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. మనిషి ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా క్షమాగుణంలోని నిజమైన ప్రేమ ఉందని చాటి చెప్పిందీనాటిక. పిఎస్.నారాయణ అందించిన మూల కథకు పరమాత్మలు శివరం నాటకీకరణ

కోటేశ్వరరావును సత్కరిస్తున్న నిర్వాహకులు

చేయగా రమేష్ మంచాల దర్శకత్వం వహించారు. అవసరంతోను అవకాశం లేక చాలామంది జీవితంలో తప్పులు చేయడం సహజమని, చేసిన తప్పులకు ప్రశ్చాత్తాప పడిన వారిని దూరం పెట్టకుండా క్షమించి దగ్గర తీసుకోవాలని నాటికతో తెలియజేశారు. పవిత్ర పాత్రలో గుడివాడ లహరి, వంశీ పాత్రలో కొత్త కొండ సత్యనారాయణ, హరి పాత్రల రమేష్ అలరించారు.

అందని ఆకాశం..

వయసులో ఉన్నప్పుడు ఏం చేయాలి, ఏం చేయకూడదో నేటి యువతరాన్ని మేల్కొల్పేదిగా సాగింది అందని ఆకాశం నాటిక. మిత్ర క్రియేషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సాయి పద్మశాకర్ రచించిన అందని ఆకాశం నాటికలో మూడుపర్యాయాలుగా విభజించివయస్సులోనే చేయకూడని పనులతో ఇబ్బందులు ఎదుర్కొన్న తాత్పర్యాన్ని పూసగుచ్చినట్టు చెప్పారు. తల్లితండ్రుల ప్రేమానురాగాల కన్నాఏది ఎక్కువ కాదని చెబుతూ నాటికను ముగించారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట మండలం జి.మేడపాడులో నిర్వహించిన వాలంటీర్ల పురస్కారసభలో దొరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాలంటీర్లను దొరబాబు శాలువాలతో సత్కరించారు. ఆలాగే హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ డవులూరి దొరబాబును వాలంటీర్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, సర్పంచ్ పటాని దేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోరంపూడి రమేష్, వైసిపి

రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని రౌతులపూడి ఎంపిపి ఎస్‌పికి వినతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రత్తిపాడు ఎంఎల్ఎ అనుచరుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన నాయకులు ఎస్పి సతీష్‌కుమార్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. రౌతులపూడి ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మండలంలో తనకు ప్రొటోకాల్ పాటించట్లేదన్నారు. ఎస్‌టి మహిళ కావడంతో వివక్ష చూపుతున్నారన్నారు. ఎంఎల్ఎ ఆదేశాలతో అతని అనుచరులు జిగిరెడ్డి శ్రీను, జిగిరెడ్డి రమణమ్మ భర్త శ్రీను, అల్లు సాయి, పసగడుగుల నానాజీ, అల్లు సత్తిబాబు తదితరులు తమ ఇంటిపైకి వచ్చి దాడి చేశారని చెప్పారు. వారి నుంచి తమకు ప్రాణహాని ఉందన్నారు. రక్షణ

నాయకులతో కలిసి ఎస్‌పి కార్యాలయానికి వచ్చిన ఎంపిపి

కల్పించాలని కోరారు. రాజ్యలక్ష్మికి మద్దతుగా ప్రతిపాడు జడ్‌పిటిసి బెహరా రాజరాజేశ్వరి, ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహామూర్తి, వైసిపి కన్వీనర్ బెహర దొరబాబు తదితర నాయకులు హాజరయ్యారు.

మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు ఆపాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన, హింసాత్మక సంఘటనను తమను చాలా ఆందోళనకు గురిచేస్తున్నాయని రాజమహేంద్రవరం క్రైస్తవ సంఘాల జెఎసి నాయకులు పేర్కొన్నారు. క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రెవరెండ్ గెడ్డం నెల్సన్ బాబు, ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ మావుళ్ల రమేష్ కుమార్, రెవరెండ్ ఆర్థర్ ప్రసాద్ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. క్రైస్తవులపై దాడులు చేస్తూ, చర్చిలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. క్రైస్తవులపై దారుణంగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హింసాత్మక ఘటనలతో సుమారు 54 వేల మంది క్రైస్తవులు ఆ రాష్ట్రం నుంచి వెళ్లిపోయారన్నారు. వారిని తిరిగి రప్పించడంతో పాటు అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్లను అనుమతించాలని కోరారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు జి.మార్టిన్ శాంతకుమార్, శామ్యూల్, శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

పంచామృతాభిషేకంలో పాల్గొన్న ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పంచామృతాభిషేకం, ఆయుష్ హోమాల్లో ఎంఎల్ఎ చినరాజప్ప పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు రాజు, జనసేన నియోజక వర్గం ఇన్‌ఛార్జి రామస్వామి పాల్గొన్నారు.

జన జాగృతి సభ కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెరవలి

ఎంఆర్‌పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జులై 7న విజయవాడలో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో మాదిగల జన జాగృతి సభను ఏర్పాటు చసినట్టు మురుగూడి సురేష్ మాదిగ తెలిపారు. మంగళవారం పెరవలి గ్రామంలో గంగోలు మణిబాబు అధ్యక్షతన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబిసిడిలుగా వర్గీకరణ చేయాలని 1994 జూలై 7న ఉద్యమాన్ని ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. ఉద్యమాన్ని స్థాపించిన తర్వాత అప్పటి వరకు మాదిగలు అసంఘటితంగా ఉన్నవారు సంఘటత శక్తిగా కూడగట్టుకుని అతి కొద్ది కాలంలోనే ఎస్‌సి వర్గీకరణను సాధించుకోగలిగామన్నారు.

వంట గ్యాస్ లీకై మంటలు

ప్రజాశక్తి-పెరవలి

ముక్కామల గ్రామంలో అక్కినేని సత్యవతి ఇంట్లో మంగళవారం సాయంత్రం వంట గ్యాస్ ఆన్ చేయగా ఒక్కసారిగా వంట గ్యాస్ లీకయ్యింది. దీంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. ఈ సంఘటనతో యజమానురాలు స్వల్ప గాయాలతో బయటపడింది. ఈ శబ్ధం విని చుట్టుపక్కల యువకులు ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేశారు. వెంటనే ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

ప్రజా కాపునాడు జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్‌బాబు ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా సలాది శ్రీనివాస్‌బాబు ఎంపికయ్యారు. మంగళవారం స్థానిక బ్యాంకు కాలనీలో ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి అంజిబాబు

నాయకులతో శ్రీనివాస్‌బాబు

అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎంపిక జరిగింది. అనంతరం అంజిబాబు మాట్లాడుతూ పెద్దాపురం పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కాపు కళ్యాణ మండపం పనులు వెంటనే పూర్తి చేయాలని,కాపు మహిళలకు పెళ్ళికానుక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి పి.రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్ల వీర రాఘవరావు, నాయకులు పాల్గొన్నారు.

యశ్వంత్‌ను అభినందిస్తున్న దవులూరి దొరబాబు

అంతర్జాతీయ యోగా పోటీలకు 'బచ్చు' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

థాయిలాండ్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో జరగనున్న అంతర్జాతీయ యోగా పోటీలకు సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి కిల్లాడి యశ్వంత్ కుమార్ ఎంపికయ్యాడు. యశ్వంత్‌ను రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ దవులూరి దొరబాబు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామోపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 4వ వరకు ఒడిశా రాష్ట్రం కటక్‌లో జరిగిన జాతీయ యోగా పోటీల్లో యశ్వంత్ అత్యంత ప్రతిభను కనబర్చి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి యశ్వంత్ కుమార్‌ను హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఉబా జాన్ మోసెస్, పిఎంసి అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్ బలుసు వాసు, తదితరులు అభినందించారు.

అంతర్గత కాలువలను అనుసంధానించాలి

ప్రజాశక్తి - రాజమండ్రి

మోరంపూడిలో నిర్మించిన అంతర్గత కాలువలను నేషనల్ హైవే-16లో నిర్మించిన ప్రధాన కాలువలతో అనుసంధానించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశించారు. మంగళశారం మోరంపూడిలో శానిటేషన్ నిర్వహణను కమిషనరు పరిశీలించారు. కాలువల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి నీటిపారుదలకు ఎటువంటి అడ్డంకులూ లేకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా మోరంపూడిలో నిర్మించిన అంతర్గత కాలువలు ప్రధాన కాలువతో అనుసంధానించకపోవుట వల్ల వర్షం వచ్చినపుడు పెద్ద ఎత్తున నీరు నిలిచిపోతోందని గుర్తించారు. నేషనల్ హైవే అధారిటీ వారు నేషనల్ హైవే- 16 లో నిర్మించుచున్న కాలువ పూర్తి చేస్తే ఆ కాలువతో అనుసంధానించవలసి ఉంటుందని అధికారులకు ఆయన తెలిపారు.

గోదావరిలో వ్యర్థాలను నిరోధించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పేపర్ మిల్లు వ్యర్థాలు గోదావరిలో కలవకుండా చర్యలు తీసుకోవాలని అదే సమయంలో వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న పేపర్ మిల్లు మూతపడకుండా చూడాలని గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు టికె.విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఈ మేరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులను కోరనున్నట్లు ఆయన చెప్పారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి వ్యర్థాల వల్ల గోదావరి జలాలు కలుషితం అవుతున్నందున, దీన్ని అరికట్టాలని 46 రోజులు దీక్ష చేసిన విషయాన్ని ప్రస్తావించారు. నమామి గోదావరి స్కీమ్‌లో కేంద్రం రూ.54 కోట్లు మంజూరు చేయగా, దీనికి మ్యాచింగ్ గ్రాంటు రాష్ట్ర ప్రభుత్వం రూ.34 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజమండ్రి వచ్చినపుడు చేసిన విజ్ఞప్తికి స్పందించి, ఆమేరకు నిధులు విడుదల చేసారని తెలిపారు. దీని వల్ల గోదావరిలో కలిసే హాస్పిటల్ వ్యర్థాలు, మలమూత్రాల వ్యర్థాలను శుద్ధిచేయడానికి హుకుంపేటలో 50 ఎంఎల్‌డి ప్లాంట్ వస్తుందని ఆయన తెలిపారు. ఇక పేపర్ మిల్లు వ్యర్థాలు వెంకట నగరం దగ్గర కాకుండా పైప్ లైన్ ద్వారా ధవళేశ్వరం దాటాక

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

గోదావరిలో శుద్ధిచేసి కలిపేలా చూడాల్సి ఉందని విశ్వేశ్వర రెడ్డి చెప్పారు. ఇందుకోసం ఎన్నోసార్లు పేపర్ మిల్లు యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నామని ఆయన గుర్తుచేశారు. సిఎస్‌ఆర్ ఫండ్స్ కింద ఖర్చు చేయకుండా ఆ నిధులను ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఇవ్వడం వల్ల పేపర్ మిల్లు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు చంద్రు వీరభద్రరావు, ఎన్.అప్పారావు, ఎస్. వి.వి రెడ్డి, సుబ్బరాజు, సివిల్ అప్పారావు, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **YARLAGADDA DEVI, W/o. YARLAGADDA BALAKIRISHNA** Old name mentioned in my Husband **Passport No. A3959958** issued by Hyderabad authority hereby state that my actual and correct name is **YARLAGADDA SRIDEVI** mentioned in Aadhar card and Pan Card **YARLAGADDA SRIDEVI** and **YARLAGADDA DEVI** both names are one and the same person.

డాక్యుమెంటు పోయినది

నిడదవోలు మండలం, కోరుమామిడి గ్రామ కాపురస్తులు **ముళ్ళపూడి శ్రీనివాసరావు, తండ్రి: హనుమంతరావు** నాకు చెందిన నిడదవోలు సబ్ రిజిష్ట్రీలో రిజిష్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం.2067/1996 ఒరిజినల్ దస్తావేజు కోరుమామిడి నుండి నిడదవోలు ఆటోలో వచ్చుచుండగా **12.06.2023**వ తారీఖున పోయినది. దొరికినవారు ఈ క్రింది వారికి అందజేయవలసినదిగా కోరుచున్నాము.

ముళ్ళపూడి శ్రీనివాసరావు, తండ్రి: హనుమంతరావు

ఫోన్: 9494621505

డాక్యుమెంట్సు పోయినవి

నా క్లయింటు ఏలూరు జిల్లా, పోలవరం మండలం, పాత పట్టిసీమ గ్రామ కాపురస్తులు తెలగంశెట్టి లక్ష్మీనారాయణ గారి కుమారుడు బలరామ్ ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా.., నా క్లయింటు యొక్క తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, కుక్కునూరు గ్రామం తాలూకు డో.నెం. 4-38, తాలూకు ఒరిజినల్ డాక్యుమెంట్సు నెం. 2352/2009, 2367/2011 తాళ్ళపూడి గ్రామములో జిరాక్సు కాపీలు నిమిత్తం తీసుకొని వెళ్ళుచుండగా తాళ్ళపూడి గ్రామంలో పడిపోయినది. ఎవరికైననూ సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన ఎడల అందచేయగలరు.

గద్రే శ్రీనివాసరావు
న్యాయవాది, కొవ్వూరు,
తూర్పు గోదావరి జిల్లా.
సెల్: 99122 11555
85004 11555

కొవ్వూరు,
13-06-2023.